

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 12 | జూన్ | 2026 | పేజీలు: 08


### కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా

# తీర్చిదిద్దుతాం

**ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం**

**మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

**జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నూతన కలెక్టరేట్**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి ..మిగతా 2లో



### 'మా శక్తి' బ్రాండ్‌తో మహిళా ఉత్పత్తులకు

# కొత్త గుర్తింపు

**'మా శక్తి' బ్రాండ్ లోగో ఆవిష్కరణ**

**మహిళా ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లక్ష్యం**

**డిజిటల్ మార్కెటింగ్‌తో ఆదాయ పెంపు**





**ములుగు, అక్షిత న్యూస్:** ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఇకపై 'మా శక్తి' బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి 'మా శక్తి' బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు.

**మహిళా ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు: మంత్రి సీతక్క**

మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేస్తున్న పసుపు, కారం, ఇప్పపువ్వు ఉత్పత్తులు, హస్తకళలు, పెయింటింగ్స్, బొమ్మలు, టైలరింగ్ ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు కల్పించేందుకే 'మా శక్తి' బ్రాండ్‌ను రూపొందించినట్లు తెలిపారు. బ్రాండింగ్, ప్యాకింగ్, లేబులింగ్ ద్వారా ..మిగతా 2లో

### సేంద్రియ వ్యవసాయంతో

# అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ అక్షిత బ్యూరో:** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామంలో పోతరాజుల బాలేష్ అనే రైతు తన నాలుగున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పంటలను ,సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వరి, కూరగాయలు, పండ్ల తోటలు ..మిగతా 2లో

### డబుల్ బెడ్రూం ఇళ్ల పనులను

# వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**అదిలాబాద్, అక్షిత బ్యూరో:** మావల మండల కేంద్రంలోని కేఆర్కే కాలనీలో లబ్ధిదారుల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు సంబంధించిన విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్ ..మిగతా 2లో

### పొగాకు నియంత్రణ చర్యలను

# ప్రతిష్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** జిల్లాలో పొగాకు నియంత్రణ చర్యలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఐ.ఏ.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్, ఐడీఓసీ, రాయగిరి, భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ..మిగతా 2లో

## డబుల్ బెడ్రూం ఇళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఇతర పెండింగ్ పనులన్నింటినీ వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ స్థానిక గాంధీ పార్క్‌ను సందర్శించి, పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్‌లో నిర్మిస్తున్న 7 ఫామ్ పాండ్స్, 5 బోర్ వేల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీటితో పాటు పిల్లలను ఆకట్టుకునే చిల్డ్రన్ ట్రైన్, పార్క్‌లోని ఇతర మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ రాజు, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌లతో పాటు ఇంజనీరింగ్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల. అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పొగాకు నియంత్రణ చర్యలను ప్రతిష్టంగా అమలు చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 31న నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన, అమలు మరియు తనిఖీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 సంవత్సరానికి ప్రకటించిన "అన్మాస్కింగ్ ద అప్పీల్ -- కౌంటరింగ్ నికోటిన్ టొబాకో అడిషన్ " అనే అంశానికి అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో కోప్టా చట్టం--2003 నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, విద్య, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రజా ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో చట్ట ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి, విద్యాశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులను పొగాకు వ్యసనానికి దూరంగా ఉంచేందుకు సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను పొగాకు రహిత విద్యాసంస్థలు గా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, నిషేధ బోర్డులు ఏర్పాటు చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మరియు మార్గదర్శకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లాను పూర్తిస్థాయిలో పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు, ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీలు, వాక్‌థాన్‌లు, ఐఈసీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పొగాకు వ్యసన నిర్మూలన మరియు మానసిక ఆరోగ్య సేవలకు సంబంధించిన టెలి-మానస్ హెల్ప్‌లైన్ 14416 మరియు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న సేవలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ, డా. ఎం. మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మధుసూదన్ రావు, జిల్లా అగ్నిమాపక అధికారి, డా. వీణ, డా. ఇందిరా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, ఐ. పద్మ,.జి. ఇస్తారి, తో పాటు జిల్లాలోని అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'మా శక్తి' బ్రాండ్‌తో మహిళా ఉత్పత్తులకు కొత్త గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి...**

ఉత్పత్తులకు మార్కెట్లో విశ్వసనీయత పెరుగుతుందన్నారు.

మహిళల ఉత్పత్తులను రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి డిజిటల్ వేదికల ద్వారా విక్రయాలకు అవకాశం కల్పించి మహిళల ఆదాయాన్ని పెంచనున్నట్లు చెప్పారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి ఆధునిక నైపుణ్య శిక్షణలు అందించనున్నట్లు వెల్లడించారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు అవసరమైన యూనిఫాంల తయారీలో






మహిళా సంఘాలకు అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఆకులతో తయారుచేసే ప్లేట్లు, గ్లాసుల ఉత్పత్తిని ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు పెంచనున్నట్లు పేర్కొన్నారు.

మేడారం, లక్నవరం, బొగత జలపాతం, రామప్ప వంటి పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పర్యాటక రంగంతో అనుసంధానం ద్వారా మహిళలకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

### మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు: కలెక్టర్

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో తయారవుతున్న మహిళా ఉత్పత్తులన్నింటికీ ఒకే బ్రాండింగ్, ఒకే లేబులింగ్ విధానం అమలు చేస్తామని తెలిపారు. డిజిటల్ మార్కెటింగ్, ప్యాకింగ్, మార్కెట్ అనుసంధానం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ములుగును మహిళా పారిశ్రామిక అభివృద్ధికి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

**మొదటి పేజీ తరువాయి...**

మరియు ఇతర పంటలను పరిశీలించి రైతుతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందించడంలో సేంద్రియ వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రైతులు తయారు చేస్తున్న జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ కషాయాలు తదితర సహజ ఎరువులు తయారీ విధానాలను కలెక్టర్ పరిశీలించారు. పంటల ఎదుగుదల, దిగుబడి పరిస్థితులు, సాగు ఖర్చులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులు మరింత ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సాంకేతిక సూచనలు అందిస్తూ సేంద్రియ సాగును విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోలు), రైతు వేదికల ద్వారా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఆదర్శ సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేసి ఇతర రైతులకు ప్రేరణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అలాగే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు ధృవీకరణ (సర్టిఫికేషన్), బ్రాండింగ్, మార్కెటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించి సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సేంద్రియ వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం అత్యంత అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి లావణ్య, సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిణి సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం

**మొదటి పేజీ తరువాయి...**

పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు.



కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో
# రైతులు అధిక లాభాలు సాధించాలి

**పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి**

**రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన**

**ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రోత్సాహం**










ములుగు, అక్షిత న్యూస్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

**సేంద్రియ సాగుతో ఆరోగ్యకర జీవనం సాధ్యం: మంత్రి సీతక్క**

మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. వ్యవసాయంలో అధిక రసాయనాల వినియోగం అనేక అనర్థాలకు దారి తీస్తుందని, సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రైతు రుణమాఫీ ద్వారా రూ.21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. తొలి దశలో ప్రారంభమైన ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం వేలాది ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం అందించే పంటగా రైతులు దీనిని స్వీకరించాలని సూచించారు. పోడు, బీడు భూముల్లో కూడా ఆయిల్ పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**సాంకేతికతతో వ్యవసాయ ఆదాయం పెంచుకోవాలి: జంగా రాఘవరెడ్డి**

ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.


**మెగా రైతు మేళాలు అవగాహనకు వేదిక: కలెక్టర్ హేమంత్ సహదేవరావు**

జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

**ఉత్తమ రైతులకు సన్మానం**

ఈ సందర్భంగా ఉత్తమ రైతులను మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధించిన వివిధ ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన వరి నాటు యంత్రాన్ని మంత్రి సీతక్క స్వయంగా నడిపి దాని పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా అధికారులు, ఆత్మ కమిటీ చైర్మన్లు రవీందర్ రెడ్డి, కర్ర అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య...



లోకేశ్వరం,జూన్ 10అక్షిత న్యూస్ :నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి రాజురా గ్రామంలో చోటుచేసుకుంది. లోకేశ్వరం ఎస్సై అశోక్,తెలిపిన వివరాల ప్రకారం,రాజురా గ్రామానికి చెందిన తమ్మారాసి పెద్ద రాజన్న ,(54)తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య సుమారు (20) సంవత్సరాల క్రితమే మరణించగా,కుమారుడు ఆరు నెలల క్రితం జీవనోపాధి నిమిత్తం దుబాయ్‌కు వెళ్లాడు.దీంతో పెద్ద రాజన్న, ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు.ఇటీవల చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురైన రాజన్న,మంగళవారం రాత్రి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఎస్సై అశోక్,తెలిపారు.మృతుడి తండ్రి భూచన్న, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు...

## 49 వ డివిజన్ ఓపెన్ జిమ్ ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ అక్షిత న్యూస్ కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ కురుమవాడ ప్రభుత్వ పాఠశాల సమీపంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు యువతలో ఫిట్‌నెస్ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని, అందుకోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "ఫిట్ ఇండియా" పిలుపుకు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామంపై దృష్టి సారించాలని కోరారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని మేయర్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆరోగ్య, క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

సీఎస్ఆర్ నిధులను ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్‌ను మహిళలు, యువకులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజా ఆస్తులను పరిరక్షిస్తూ వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మేయర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ కార్పొరేటర్లు కర్రె పద్మ అనిల్, గాజె రమ శివరామ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లి పంచాయతీ కార్యదర్శి సభావట్ వెంకటేష్‌కు ఘన వీడ్కోలు



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి అప్పాయిపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా 05-06-2019 నుండి 31-05-2026 వరకు విశిష్ట సేవలందించిన శ్రీ సభావట్ వెంకటేష్ జనరల్ బదిలీలలో భాగంగా అచ్చంపేట మండలంలోని ఐనోల్ గ్రామపంచాయతీకి బదిలీ కావడంతో గ్రామంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయ మాట్లాడుతూ, శ్రీ సభావట్ వెంకటేష్ గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, తన విధులను సమర్థవంతంగా నిర్వహించి గ్రామానికి విశేష సేవలు అందించారని తెలిపారు.ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు మాట్లా డుతూ, వెంకటేష్ గారి సేవలను అభినందించి, ఐనోల్ గ్రామపంచాయతీలో కూడా ఇదే విధంగా ప్రజాసేవ చేసి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ విజయ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్--ములుగు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి,ఇద్దరికి గాయాలు



వరంగల్, అక్షిత బ్యూరో:వరంగల్--ములుగు జాతీయ రహదారిపై ఊరుగొండ సమీపంలోని పసరగొండ క్రాస్ రోడ్ వద్ద కొద్దిసేపటి క్రితం విషాదకర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాటర్ ట్యాంకర్ ద్వారా రోడ్డుపై నీళ్లు చల్లుతున్న సమయంలో ములుగు వైపు వెళ్తున్న ఇసుక లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుడి వివరాలు, గాయపడిన వారి పరిస్థితి, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బిసి పొలిటికల్ జేఏసీ కమిటీలు

## నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి





నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం లో గురువారం రోజున బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సీతారాల కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకతాటి పైకి వచ్చి బీసీలు చట్టసభలలో అడుగుపెట్టాలని అప్పుడే ఆయా రంగాలలో బీసీలకు ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో బీసీ పొలిటికల్ జేఏసీ రాజకీయ పార్టీగా రూపాంతరం చెందే అవకాశం ఉందన్నారు.

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సీతారాల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో వారి హక్కులపై పోరాటం చేయటానికి మరియు చట్టసభల్లో అడుగుపెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తిమ్మాజీపేట మండల బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులుగా సి.శివ, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ. జనరల్ సెక్రెటరీ శేఖర్, యూత్ ప్రెసిడెంట్ ఎస్.రమేష్, సోషల్ మీడియా జగదీష్, మహిళా విభాగం తిమ్మాజిపేట బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షురాలుగా ఏ.మనమ్మ, జనరల్ సెక్రెటరీగా ఎం.మంజుల ఉపాధ్యక్షురాలుగా సత్యమ్మ కు కండువాలతో ఆహ్వానించి నియామక పత్రాలు బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సితారాల అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారుల సేవలు ప్రశంసనీయం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## బదిలీపై వెళ్లిన ఉన్నత అధికారులకు ఘన సన్మానం



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి జిల్లాలో సుదీర్ఘ కాలం పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందించిన అధికారుల పనితీరు ఎంతో ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన జిల్లా రవాణ శాఖ అధికారి మహమ్మద్ సంధాని, క్వాలిటీ కంట్రోల్ ఈఈగా వెళ్లిన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ లను




ఇల్లందు క్లబ్ హౌస్ లో ఘనంగా సన్మానించారు. జిల్లా ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..బదిలీపై వెళ్లుతున్న అధికారులను శాలువాలతో సన్మానించి, వారి సేవలను కొనియాడారు.

జిల్లాలో విధులు నిర్వహి ంచిన కాలంలో వారు అందించిన సేవలు విశేష మైనవని, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన నిబద్ధత ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ కొత్త బాధ్యతల్లో అదే విధమైన కృషి కొనసాగించాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అధికారులు తమ సేవా కాలంలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డు వెడల్పు చేయండి, రోడ్డు ఆక్రమణలను తొలగించండి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్.




Dr. M. SANJAY KUMAR
M.S (Oph)
M.L.A
21 - Jagtial Assembly Constituency
Telangana
(Dr.యం. సంజయ్ కుమార్)
MLA
H.No. 7-6-227, PAVANI EYE HOSPITAL, ASHOK NAGAR, JAGTIAL-505 327, TELANGANA

జగిత్యాల అక్షితబ్యూరో:జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయం లో కమిషనర్ సత్యప్రణవ్ ని కలిసి జగిత్యాల పట్టణం లో యవర్ రోడ్డు వెడల్పు మరియు రోడ్డు ఆక్రమణల తొలగింపు మరియు ఇతర పనుల అభివృద్ధి పనుల పై వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జగిత్యాల పట్టణములో గల యావర్ రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని అమలు చేస్తామని హామీ యిచ్చినారు. కావున, జగిత్యాల పట్టణములో మిషన్ కాంపౌండ్ నుండి కొత్త బస్ స్టాండ్ మంచాల కృష్ణ పెట్రోల్ బంక్ వరకు వెడల్పు చేయుటకు గురి కాగల యాజమానుల డాక్యుమెంట్లు పరిశీలించి ఫైల్ సిద్ధము చేయుటకు కోరడం జరిగింది.జగిత్యాల పట్టణములో వివిద ప్రదేశములలో వ్యాపారులు రోడ్లు ఆక్రమించి పర్మనెంట్ షెడ్డు వేసుకుని ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ వ్యాపారము చేస్తున్న వాటిని తొలగించి, తోపుడు బండ్ల వారు మాత్రము వ్యాపారము చేసుకునే అవకాశము కల్పించాలి.

జగిత్యాలలో బీట్ చౌరస్తా లో నిర్మించిన సమీకృత వేజ్-నాన్ వెజ్ మార్కెట్ లో మటన్, చికెన్, ఫిష్ మరియు పూలు పండ్లు కూరగాయలు పెట్టుకుని మార్కెట్ సక్రమముగా నడిచే విధంగా త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఎయంసి చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ అఖిల్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు..

## జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. తెలంగాణ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని బుధవారం శేరిలింగంపల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అరెకపూడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినందుకు ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మియాపూర్ లో జరిగిన బహిరంగ సభలో శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను తన ప్రసంగం ద్వారా వినిపించడంతోపాటు భూ కేటాయింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడంపై జర్నలిస్టు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతోపాటు శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్న కారణంగా చందానగర్ లో కేటాయించిన ఒక ఎకరా స్థలం పక్కనే ఖాళీగా ఉన్న మరో ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు ఎమ్మెల్యే గాంధీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ విషయమై మరో ఎకరా కేటాయింపు కోసం ప్రభుత్వంతో మరోసారి చర్చించాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సహకారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. చందానగర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన ఒక ఎకరం స్థలానికి సర్వే నిర్వహించాలని తహసీల్దార్ కు ఫోన్ చేసి సూచించారు. ఈ భూమి పక్కనే ఉన్న మరో ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గతంలో సబ్ స్టేషన్ కోసం కేటాయించిన సదరు స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని దృష్టిలో ఉంచుకొని సబ్ స్టేషన్ ను మరో ప్రాంతానికి బదిలీ చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గాంధీని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్,అమృత్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్, జర్నలిస్టులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్

# పేదల పాలిట వరం

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** పేదల పాలిట వరంగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 165 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆడపిల్ల పెళ్లి చేయడం అనేది పేద కుటుంబాలకు పెద్ద భారమని చెప్పారు. పెళ్లి అనంతరం ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడమే కాకుండా ముఖ్యమంత్రిని ఒప్పించి వేలకోట్ల రూపాయలను తెచ్చి మన మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు



చేస్తుందని చెప్పారు. ప్రధానంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల పేరుతోనే అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, ప్రతి పేద ఇంటి అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రతి ఇంట్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా





ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు తాహెర్, గులాం జహీర్, ఫక్రు, మజ్జీద్, నాయకులు అజ్మత్ అలి, ఖాజా పాషా, మోసిన్ , మొయిజ్, అలీం మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలన

**వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలి**

**వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల





పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.

ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రిలే నిరాహార దీక్షల సందర్భంగా మెమోరండం ఇచ్చిన కార్మిక నేతలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ 18,19 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో నిర్వహించే రిలే నిరాహార దీక్షలు గురించి వరంగల్ మహానగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కి గురువారం మెమోరండం సమర్పించడం జరిగినది. ఇందులో భాగంగా కౌన్సిల్ లో ఆమోదం పొందిన సానిటరీ జవాన్లకు 19,500 హెవీ వెహికల్స్ నడిపే డ్రైవర్లకు 20,500/- రూపాయలు కనీస వేతనాలు అమలు చేయుట కొరకు,అలాగే పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు మాస్కులు గ్లౌజ్, కొబ్బరి నూనె,సబ్బులు తదితర వస్తువులు అందజేయాలని అడిషనల్ కమిషనర్ ని కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జన్ను.ప్రకాష్ నాయకులు ఆర్ సాంబయ్య, ఎన్ శ్రావణ్, కే సుమన్,కొమ్ము దాసు,పి శివ, ఆర్.బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.



**కరీంనగర్ అక్షిత బ్యూరో** హుస్నాబాద్ - కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానంలో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనుల తీరును పరిశీలించారు.విద్యుత్ తీగల స్తంభాల తొలగింపుపై సిబ్బందితో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం రహదారి విస్తరణ లో భాగంగా కొండాపూర్ గ్రామ శివారుల్లో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు. రోడ్డు విస్తరణలో పెండింగ్ లో ఉన్న కల్వర్టులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ 1,2 కింద 163.20 కోట్లు మంజూరు చేసింది. కొత్తపల్లి నుండి సందరగిరి 10 కిమీ రోడ్డు విస్తరణకు ప్యాకేజీ -1 కింద 86 కోట్లు మంజూరు చేసింది. సుదరగిరి నుండి హుస్నాబాద్ కి ప్యాకేజీ 2 కింద 77.20 కోట్లు మంజూరు చేసింది.

## సిలివేరు వెంకన్న కు ఘన నివాళ్ళు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు పరిధిలోని మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన సిలివేరు వెంకన్న దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించి నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చి మనోధైర్యం గా ఉండాలని ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా వారితో పాటు భద్రా చారీ కాలనీ వాసులు ఇమ్మాన్యేల్ మల్లేష్ రమేష్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బిజెపి

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ బీజేపీ పనే

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకురి నాగరాజు



ఖమ్మం /అక్షిత బ్యూరో : బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆరోపించారు. గురువారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ ఎన్నికల సంఘం కలిసి పన్నిన కుట్రలో భాగమే ఈ తిరస్కరణ అని ఆయన ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ లాంటి నాయకులు రాజ్యసభలో ఉంటే బిజెపి కుట్రలు సాగవనే ఆమే నామినేష ను తిరస్కరించారని ఆయన ఆరోపించారు. నామినేషన్‌ను తిరస్కరించే అధికారం రిటర్నింగ్ అధికారికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయం సుప్రీంకోర్టు మార్గద ర్శకాలను ఉల్లంఘించడమే అని ఆయన అన్నారు. బీజేపీ ఒత్తిడితోనే ఎన్నికల సంఘం మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండు జానయ్య నెలకొండపల్లి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పొట్ట పంజర రవి పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గట్టికొండ విజయ్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో నాణ్యమైన గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి: డీపీఓ కటకం కల్పన



రాయపర్తి అక్షిత ప్రతినిది గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని శాఖల సమన్వయంతో నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) రూపొందించాలని జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన సూచించారు. గురువారం రాయపర్తి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జీపీడీపీ తయారీపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో కూచన ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీపీఓ కటకం కల్పన, ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కటకం కల్పన మాట్లాడుతూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖల నిధులు, పథకాలను అనుసంధానం చేస్తూ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రోగ్రామ్ మేనేజర్ జానకీరామ్ మాట్లాడుతూ ప్రణాళికల రూపకల్పనలో మహిళలు, వెనుకబడిన వర్గాలు సహా ప్రతి గ్రామస్తుడి భాగస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సూచనలు, అవసరాల ఆధారంగా ప్రణాళికలు రూపొందిస్తే గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ మంచి ప్రణాళికే గ్రామాభివృద్ధికి తొలి మెట్టు అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల మౌలిక వసతులు, ఉపాధి, పారిశుధ్యం తదితర అంశాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, కొత్తూరు, మైలారం గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు ఆశిష్, అనిల్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





వరంగల్, అక్షిత బ్యూరో: నిర్వహించాల్సిన విధులను నిర్వహించకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం కిట్స్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తోలి సారిగా గతంలో ఎన్నడు లేని విధంగా సిసిటిఎనఎస్ అప్లికేషన్ 2.0 ద్వారా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ అనలైన్ పద్దతిలో సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు.

అనంతరం అధికారులను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్ళి తనిఖీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యా సంస్థల 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పోగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, రానున్న విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకోని విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను పాఠశాలలకు తరలించే స్కూల్ బస్‌ల స్థితిగతులపై స్థానిక పోలీస్ అధికారులు వ్యక్తిగతం వెళ్ళి బస్సులను తనిఖీ చేయాలని. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వరుస సంఘటనలను దృష్టిలో వుంచుకోని నగరంలో నేపాల్ దేశానికి చెందిన పౌరులు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడ నివస్తున్నారు, ముఖ్యంగా ఇండ్లల్లో పనిచేసే వారి వివరాలను సేకరించాలని రాబోవు లోక్ ఆదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని, పెండింగ్ కేసులను పరిష్కరించడంతో పాటు, పెండింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, అదనపు డిసిపిలు రవి,బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# బొమ్మ సెంటర్ దగ్గర చర్చకు సిద్ధమా

## భూపాలపల్లి లో మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి

## శిలాఫలకాలను కూల్చి మళ్ళీ కట్టడమే మీరు చేసే అభివృద్ధి

## మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది

## బీఆర్ఎస్ నాయకుల పై ఆరోపణలు మాని భూపాలపల్లిని అభివృద్ధి చేయండి

## 29 వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి




అక్షిత ప్రతినిధి భూపాలపల్లి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పై , నియోజకవర్గం లో ఆయన చేసిన అభివృద్ధి పై అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , 29 వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి అన్నారు.. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిఆరెస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు..ఈ ప్రెస్ మీట్ లో 29 వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు..చిన్న గ్రామం గా ఉన్న భూపాలపల్లి నీ మున్సిపాలిటీగా చేసింది గండ్ర వెంకటరమణా రెడ్డి అని అన్నారు.. భూపాలపల్లి కి బస్ డిపో రావడానికి కారణం కూడా ఆయనే అన్నారు..రెండు సార్లు ఎమ్మెల్యే గా, ఒక్క సారి ఎమ్మెల్సీ గా పదవులు చేపట్టి ఈ నియోజవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు.. అలాంటి వ్యక్తి మీద ఆయన చేసిన అభివృద్ధి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 30 నెలలు గడుస్తున్న భూపాలపల్లి మున్సిపాలిటీ లో అభివృద్ధి ఎందుకు జరగడం లేదని గండ్ర హరీష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ను ప్రశ్నించారు.. అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి అటు సుభాష్ కాలనీ వరకు,ఇటు కృష్ణకాలనీ వరకు రోడ్డు విస్తరణ పనులు ఎందుకు జరగడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు..మీ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ హయం లో వేసిన శిలాఫలకాలను కూల్చి కొత్తవి కట్టడమే అని ఎద్దేవా చేశారు..దమ్ముంటే అంబేద్కర్ బొమ్మ దగ్గరకు రండి మీరు చేసిన అభివృద్ధి, మేము చేసిన అభివృద్ధి పై చర్చ పెడదాం అని సవాలు విసిరారు..

అప్పుడు బొమ్మ సర్కిల్ దగ్గర ప్రజలే చెబుతారు భూపాలపల్లి ని ఎవరు అభివృద్ధి చేశారో అని అన్నారు.. ఇప్ప టికైనా మున్సిపల్ చైర్మన్ భూపాలపల్లి అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్దు, మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం,**

**ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయండి,**

**కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్**

**హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ,**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సంక్షేమ సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని కల్వకుర్తి పట్టణ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ ఆయా పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి ప్రాజెక్టు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి కావాలని, వాటి నిర్వహణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

మొదటగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కలెక్టర్, షాపుల కేటాయింపు విధానం, వినియోగ పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వాణిజ్య సముదాయం ద్వారా స్థానిక యువతకు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న దుకాణాలను కార్పొరేషన్ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించి ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిపై ఇంజినీర్లతో మాట్లాడిన ఆయన, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే నిర్మాణ సామగ్రి, సిబ్బందిని పెంచి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి పట్టణంలోని క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ అక్కడి సదుపాయాలను పరిశీలించారు. పశువుల కొనుగోలు, విక్రయాల కోసం వచ్చే రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌లో పరిశుభ్రతను కాపాడటంతో పాటు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకురావాలంటే నాణ్యత, పారదర్శకత, సమయపాలన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిని బాధ్యతాయుతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాబ్ అప్లికేషన్ ఫీజును తగ్గించాలి..

**బీసీ సమాజ్ డిమాండ్**



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** నిరుద్యోగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టి షాక్ ఇస్తూ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్స్ ఫీజు ను భారీగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెంచడాన్ని వెంబడే తగ్గించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో 200 ఉన్న ఫీజు ను ఏకంగా 1000 కు పెంచిందని కొత్తగా నోటిఫికేషన్స్ వేసి 1000 ఫీజు ను నిర్ణయించడశీ నిరుద్యోగ యువతకు మోయ లేని భారాన్ని పెట్టిందని పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే వారి నుంచి నయా పైసా తీసుకోబొమ్మని అభయహస్తం మ్యానిఫెస్టోలో ప్రకటించి ఈరోజు నిరుద్యోగ యువతను కాంగ్రెస్ బ్రభుత్వం మోసం చేసిందన్నారు. హాస్టల్స్ లో అద్దె గదుల్లో ఉంటూ పూట గడవని పరిస్థితిల్లో అప్పులు చేస్తూ ఉంటున్న నిరుద్యోగ యువతకు ఫీజు పెంచడాన్ని పెద్ద గుదిబండిలా మారిందని నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితు లను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పెంచిన జాబ్ అప్లికేషన్ ఫీజు ను తగ్గించాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి. పనిస్థలాల్లో కాదు**

**అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి భవిష్యత్తును దోచుకునే సామాజిక దురాచారం. ప్రతి చిన్నారి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే హక్కు కలిగి ఉన్నారు. బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు సహకరించాలి. బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే నిజమైన అభివృద్ధికి నాంది. పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా అందరం బాధ్యతతో పనిచేస్తూ బాల్యాన్ని కాపాడి బాల కార్మికత్వాన్ని నిర్మూలిద్దామని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమశాఖ అధికారి,సుధారాణి వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చిన్నమ్మ తామస్,జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, సఖి సెల్టర్ అడ్మినిస్టేటర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతన పరికరాలను ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం.







**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంగురువారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. కమిషనరేట్ వాహనాల నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు గాను రూపొందించిన ‘టూ పోస్ట్ హైడ్రాలిక్ లిఫ్ట్’ మరియు 3 హెచ్.పి కంప్రెషర్‌తో కూడిన టైర్ చేంజర్ టూల్’ లను సీపీ పరిశీలించి, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ గ్యారేజ్ నందు ఈ నూతన పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా ఇక్కడ పనిచేసే మెకానిక్‌లకు వాహనాల రిపేర్ పనులు సులభతరం అవుతాయి. ఈ హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా వాహనాన్ని సులభంగా పైకి లేపి, కింది భాగంలో ఉండే ఎలాంటి మరమ్మత్తులనైనా ఎంతో సురక్షితంగా, వేగంగా చేసుకునే వీలుంటుంది. అలాగే 3 హెచ్.పి కంప్రెషర్ టైర్ చేంజర్ టూల్ ద్వారా వాహనాల టైర్ల మార్పిడి ప్రక్రియ మరింత సులభం కానుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు త్వరితగతిన అందుబాటులో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. గ్యారేజ్ నిర్వహణను, వాహనాల భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వు విభాగానికి ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు మేడ కిరణ్ కుమార్, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి కమిషనరేట్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన అధికారులు, మెకానిక్‌లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో బీఎస్పీ బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ లోబారి చేరికలు

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్పీ, బీజేపీ పార్టీల నుండి పలువురు యువకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించిన గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన నాయకుడు కేసీఆర్ నని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి, నేడు మాట తప్పి ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన మహానేత కేసీఆర్ పాలనలో రైతు బంధు, రైతు బీమా,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు.నేడు కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు తగ్గాయని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తూ తిరిగి బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో పార్టీలో చేరుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్,వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్,సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,ఉప సర్పంచ్ నర్సింహా,కౌన్సిలర్ రామ్ నాయక్,మాజీ కౌన్సిలర్ సైదులు,శ్రీను,మాజీ సర్పంచ్ ప్రభాకర్,నాయకులు షాహిద్, తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్,మక్రం,సురేష్ మాజీ సర్పంచ్ అంజి నాయక్,అంజి మాస్టార్,ప్రవీన్,రమేష్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,వార్డు సభ్యులు రమేష్,కృష్ణ, సురేష్,రమేష్,బాలరాజు,ఉప సర్పంచ్ కొండల్,లాలయ్య, రాజు,చంటి,మల్లేష్,మల్లేష్,రాజు, తరుణ్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## లైంగిక దాడికి గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను పరామర్శించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం లో లైంగిక దాడికి గురై నిమ్స్ లో చికిత్స పొందుతున్న మైనర్ బాలికను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి తుమ్మల చలించి పోయారు.నిమ్స్ డైరెక్టర్ రాహుల్ తో తుమ్మల మాట్లాడారు. బాలికకు అందుతున్న వైద్య చికిత్సల వివరాలను తెలుసుకు న్నారు మెరుగైన వైద్యం అందించాలని ఎటువంటి పరిస్థితి ఎదురైనా ముందు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ డైరెక్టర్ కు సూచించారు.బాలిక తల్లిదండ్రులతో తుమ్మల మాట్లాడి ధైర్యం చెప్పారు తాను అండగా ఉంటానని ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల సహాయం అందిస్తానని తెలిపారు.ఐసిడిఎస్ అధికారులతో మాట్లాడిన తుమ్మల బాలికతో పాటు బాలిక తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని తుమ్మల నిమ్స్ అధికారులకు తెలిపారు.

## వైద్య సంస్థలలో కచ్చితంగా

# ఫైర్ సేఫ్టీ నిబంధన పాటించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి






**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు నిర్వహించబడింది.ఈ సమావేశంలో వైద్య సేవా సంస్థ శాశ్వత రిజిస్ట్రేషన్ చట్టం 2010 నిబంధనల ప్రకారం జిల్లాలోని ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లకు శాశ్వత నమోదు మంజూరు ప్రక్రియకు సంబంధించిన అంశాలను సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ వైద్య సంస్థల నుండి శాశ్వత నమోదు కోసం అందిన 17 పెండింగ్ దరఖాస్తులపై, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు గతంలో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు సమర్పించిన తనిఖీ నివేదికలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ఆయా వైద్య సంస్థలు చట్టంలో పేర్కొన్న ప్రమాణాలను పాటిస్తున్నాయా లేదా అనే అంశాలపై విస్తృతంగా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.అలాగే, జిల్లాలో కొత్తగా 16 శాశ్వత నమోదుకు దరఖాస్తు చేసుకున్న మరికొన్ని ప్రైవేటు వైద్య సంస్థల తనిఖీల కోసం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాల ద్వారా తనిఖీలు చేయడం కొరకు అనుమతులు మంజూరు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వైద్య సంస్థలలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాల అమలుపై ప్రత్యేకంగా చర్చించారు. ఆసుపత్రులు, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ కేంద్రాలలో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ల నిర్వహణ, సిబ్బందికి శిక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ప్రతి వైద్య సంస్థ తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ జిల్లా లో వైద్య సేవల నాణ్యత పెంపొందించడంతో పాటు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2010 నిబంధనలను ప్రతి వైద్య సంస్థ కచ్చితంగా అమలు చేయాలని ఈ సమావేశంలో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మినారాయణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యం. మనోహర్, జిల్లా ఫైర్ అధికారి మధుసూదన్ రావు, నోడల్ ఆఫీసర్ డా. వీణ, డా.ఇందిరా, వైస్ ప్రెసిడెంట్, యై. పద్మ, పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన ఏఎస్సై కుటుంబానికి విడో కార్పస్ ఫండ్ లక్ష చెక్ పంపిణి

### చనిపోయిన పోలీసు కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలుస్తాం

### పోలీసు కుటుంబాల సంక్షేమమే పోలీసుశాఖ కర్తవ్యం

### బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన ఏఎస్సై కుటుంబానికి విడో కార్పస్ ఫండ్ లక్ష చెక్ పంపిణి

### జిల్లా ఎస్పీ సునీతరెడ్డి




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** పోలీసు కార్పస్ విడో ఫండ్ పోలీసు కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పిస్తూ, సంక్షేమానికి కొత్త వెలుగులు నింపుతోందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో, జనవరిలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా వనపర్తి జిల్లా పానుగల్ పోలీస్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తు మరణించిన రాందాస్ భార్య లావణ్యకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద లక్ష రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, మరణించిన పోలీసు కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకుని, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను ఆరా తీశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, వారికి నిరంతరం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ కూడా త్వరితగతిన అందేలా కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ.కి జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏ.ఓ., సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్ , మరణించిన ఏఎస్సై,రాందాస్ భార్య లావణ్య , కూతురు నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ.



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ బాబు అన్నారు. కోదాడ పట్టణంలోని విద్యానగర్ లో ఎన్ ఆర్ ఎస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ ఆర్ ఎస్ స్కూల్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకి మెరుగైన విద్య అందించి వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దేలా ఎన్ ఆర్ ఎస్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు నైతిక, మానవతా విలువలు బోధించి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పీ సీ సీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తూ జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్, ప్రాథమిక, హై స్కూల్ విద్యలో కూడా అవే ఫలితాలు సాధించాలన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు అన్నిరంగాలలో రాణించేలా వారికి శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన చేసేందుకు సువిశాల క్యాంపస్ తో పాటు క్రీడలలో కూడా ట్రైనింగ్ ఇచ్చేందుకు పాఠశాల యాజమాన్యం ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్థానిక కౌన్సిలర్ తోట జ్యోతి, కాంగ్రెస్ నాయకులు తోట శ్రీను,కంభంపాటి శ్రీనివాస్, నెమ్మాది దేవమని, ఎన్ ఆర్ ఎస్ విద్యా సంస్థల చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, అడ్వైజరీ చైర్మన్ రవిశంకర్ రెడ్డి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్, లెక్చరర్లు నటరాజ్, ఉపేందర్, రజనీ కుమార్, పీ ఆర్ వో మల్లికార్జున రావు, పలువురు టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.